కూటమి నేతలను అభినందించిన అచ్చెన్నాయుడు, నాదేండ్ల

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: నియోజకవర్గ కూటమి నాయకులు ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర తదితరులు ఆదివారం మంగళగిరిలో అచ్చెన్నాయుడు ను, తెనాలిలో నాదెండ్ల మనోహర్ ను కలసి శాలువా కప్పి పూలమాలవేసి పూలబొకి అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కింజారపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో అహర్నిశలు కష్టపడి అలుపెరు గని పోరాటాలు చేస్తూ కార్యకర్తలకు, అభిమానులకు దిశానిర్దేశం చేస్తూ వైకాపా అరాచక శక్తుల్ని అక్రమాల్ని అడ్డుకొని రైల్వేకోడూరు నియోజకవర్గంలో అద్భుత ఫలితాలు సాధించారని నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ను భుజం తట్టి కొనియాడారు. కూటమికి అండగా నిలబడి

-4లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 10, జూన్ 2024 | 8 పేజీలు

అనుమతులు ఎలా ?

ప్రమాదాలకు ఎవరు బాధ్యులు- పార్కింగ్ స్థలం కరువు

ప్రైవేటు కుక్‌గా కట్టడం యజమాని- అక్రమంగా వ్యాపారం చేస్తూ పురపాలిక రాబడికి గండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధి ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో నిర్మితమవుతున్న వాణిజ్య సముదాయం ఫంక్షన్ హాలు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. చిన్నపాటి శుభకార్యాలకు వీలుగా దీనిని నిర్మిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. అయితే భవిష్యత్‌లో ఈ ఫంక్షన్ హాలులో జరిగే శుభకార్యాలకు హాజరయ్యే వారి భద్రతకు అవసరమైన చర్యలు ఇక్కడ కనిపించడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇరుకైన స్థలంలో నిర్మించడం, ఒకేదారి ఉండడం ముఖ్యంగా పార్కింగ్ ప్లేస్ అంటూ లేకపోవడం గమనార్హం. నిజానికి ఇలాంటి నిర్మాణాలకు అనుమతులలో అగ్నిమాపక శాఖ కూడా కీలకమని పలువురు గుర్తుచేస్తున్నారు. ఏదైనా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఉండాల్సిన రక్షణ ఏర్పాట్లు ఇక్కడ మృగ్యమని చెప్పవచ్చు. సమూహం అధికంగా ఉండే సమయాల్లో ప్రమాదాలు సంభవిస్తే వచ్చినవారు బయటకు పరుగులు తీసేందుకు కూడా సరైన మార్గాలు లేవని చెప్పవచ్చు. అగ్నిప్రమాదాల సమయంలో మంటలను ఆర్పేందుకు వచ్చే అగ్నిమాపక వాహనాలు ఫంక్షన్ హాలు చుట్టూ తిరిగేందుకు కూడా వీలులేకుండా ఈ నిర్మాణం కొనసాగుతోంది. ఈ నిర్మాణం హైవే బైపాస్ రోడ్డు ఆనుకుని ఉన్నకారణంగా శుభకార్యాల సమయంలో పార్కింగ్ స్థలం లేనికారణంగా వచ్చే వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలిపే అవకాశం ఉంది. ఫలితంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు కూడా ఆస్కారం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఫంక్షన్‌హాలు ప్రధానద్వారం కూడా తక్కువ వెడల్పుతో ఉందని వారు అంటున్నారు. ఈ కట్టడం ఫంక్షన్ హాలుకు ఏమాత్రం తగదని ఇలాంటి నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కట్టడం యజమాని ప్రైవేట్ కుక్‌గా పనిచేస్తూ ఇతరత్రా అనుమతులు లేని వ్యాపారాలతో రూ.లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నట్లు పలువురు గుర్తుచేస్తున్నారు. పురపాలికకు కూడా అనుమతులు లేని వ్యాపారాలకు సంబంధించి నామమాత్రంగా రూ. 30వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా పురపాలికకు ఏటా సుమారు రెండు లక్షల మేర నష్టం వాటిల్లుతున్నట్లు పురపాలిక ఉద్యోగుల ద్వారా తెలిసింది. ఈ అంశంపై అధికారులను ప్రశ్నిస్తే నిన్నమొన్నటి వరకు సదరు వ్యక్తి తానుఅధికార పార్టీకి చెందినవాడినంటూ (వైసీపీ) సమాధానం చెప్పేవారని దీంతో తాము ఏమీచేయలేకపోయామని వారు అంటున్నారు. ఈయేడాదైనా అక్రమ వ్యాపారాలకు సంబంధించి నిబంధనల మేరకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలకు సదరు అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్‌చేస్తున్నారు.

పట్ట పగలే ఇసుక దొంగలు

ప్రభుత్వ ఖనిజ సంపద కొల్ల గొడుతున్న ఇసుక అక్రమ మాఫియా

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం టక్కోలి గ్రామపంచాయతీ పెన్నా నది పరివాహక ప్రాంతం నుండి ఆదివారం పట్టపగలే ఇసుక అక్రమదారులు ప్రభుత్వ ఖనిజ సంపద కొల్లగొడుతూ ఇసుక అక్రమ రవాణా మాఫియా జోరుగా సాగుతుంది ఇసుక మాఫియా గ్యాంగ్ బరితెగిస్తూ వేల రూపాయలు సంపాదిస్తున్నారు. మా దారికి ఎవరైనా అడ్డు వస్తే అంతే సంగతులు అంటూ ఆ ప్రాంతంలో పొలాలకు వెళ్లే రైతుల రహదారి విధ్వంసం చేశారు ఇసుక అక్రమ రవాణా ఒక్కో ట్రాక్టర్ ధర 5 వేల రూపాయలు అమ్ముకుంటూ ప్రభుత్వ ఖజానా భారీగా గండి కొడుతున్నారు అధికారుల నిఘ కనిపెట్టడానికి ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో తిరుగుతూ సమాచారం ఇసుక మాఫియాకు తెలియజేస్తున్నారు వైకాపా మద్దతు దారులు ఇంకా అధికారంలో ఉన్నట్లు దౌర్జనంగా ఇసుక మాఫియా చేస్తున్నారు. ఇలా వ్యవస్థలు సర్వనాశనం చేస్తూ భారీగా గండి కొడుతున్నారు. ఇసుక మాఫియా పై స్థానిక విఆర్ఓ చంద్ర వివరణ కోరగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు కొంతమంది గ్రామస్తులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని ఇసుక రవాణా అడ్డుకట్టుకు మాపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పెన్నా నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా గట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.

టీడీపీ వైపు మేడా చూపు

స్వాగతించని తెలుగు తమ్ముళ్లు- శల్య సారధ్యంతో సుగవాసికి చుక్కలు

-నమ్మించి నట్టేట ముంచిన మల్లికార్జున వర్గం

విశాలాంధ్ర-రాజంపేట: అధికారం ఉన్న వైపు అడుగులు వేయడం మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి ఆది నుంచి అలవాటైన అంశం. అందుకేనేమో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కూటమి అఖండ మెజారిటీతో గెలుపొందడంతో మేడా అడుగులు టిడిపి వైపు పడుతున్నాయని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు అద్దం పడుతూ శుక్రవారం రోజు రాత్రి రాజంపేట పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేడా మల్లికార్జున రెడ్డి పేరిట బ్యానర్లు వెలిశాయి. 2014లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలిచిన మేడ మల్లికార్జున రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి గాలి వీస్తున్న 2019 లో తెలుగు దేశం పార్టీని గంజాయి వనంతోనూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తులసి వనంతోను పోల్చి గంజాయి వనం నుంచి తులసి వనంలోకి వెళుతున్నానని బహిరంగ ప్రకటన చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని 2019 ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికలలో సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన తనకే సీటు దక్కుతుందని ఆశించి పరాభవం చెందారు. అధిష్టానం నిర్వహించిన సర్వేలో మేడా మల్లికార్జున రెడ్డికి నియోజకవర్గ వ్యాప్తంగా వ్యతిరేకత ఉన్నట్లు తెలియడంతో అధిష్టానం మేడా మల్లికార్జున రెడ్డిని కాదని జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి అసెంబ్లీ టికెట్ కేటాయించారు. దీంతో తీవ్ర నిర్వేదనకు గురైన మేడా.. ఆకేపాటిని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రయత్నాలు చేసినట్లు పుకార్లు వినిపించాయి. ఎన్నికల ప్రచారంలో ఆకేపాటితో కలిసి ఎంపీ మిధున్ రెడ్డి తో పాటు పలువురు వైసీపీ పెద్దలను మేడా వద్దకు పంపి విఫల ప్రయత్నాలు చేయడం కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో ఎందరో ఆశావాహుల మధ్యన రాయచోటి వాసి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం కు రాజంపేట అసెంబ్లీ సీటు దక్కింది. చివరిదాకా సీట్ తనకేనని భావించిన బత్యాల చెంగల రాయుడు తెలుగుదేశం పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా రాజంపేట నియోజకవర్గంలో భత్యాల తన వర్గంతో కలిసి సుగవాసి వద్దు., బత్యాల ముద్దు అనే నినాదంతో ప్రచారం నిర్వహించి విఫల యత్నాలు చేశారు. చివరికి రాజంపేట ను వదిలి

-5లో

మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయాన్ని సాధించడంతోపాటు వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేసి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న నేపథ్యంలో మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన అట్లూరు గురమ్మ భర్త గోపయ్య టిడిపి నాయకులు అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జయ కృష్ణారెడ్డి, పాతట్లూరు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అట్లూరుగ్రామంలోవెలిసిన మాతమ్మ దేవాలయంలో 101 బిందె నీళ్లు, 101 కొబ్బరికాయ లుకొట్టి మొక్కు తీర్చుకొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, పొత్తపి నరసింహ, మస్తాన్ యాదవ్, శివరాం రెడ్డి, ఈరి గోపాలయ్య, రవి, చిన్న, మున్నూరు నరసింహ, అల్లం వెంకటసుబ్బ య్య , తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగా రమణయ్యను సత్కరించిన జనసేన ఎన్ఆర్ఐ కో కన్వీనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన ఎన్ఆర్ఐ బిసి కో కన్వీనర్ పవన్ ఉప్పుటూరి సమక్షంలో కడప జిల్లా జనసేన నాయకులు తుంగా రమణయ్య ను ఆదివారం తన కార్యాలయంలో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మా నాయకులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుని తిప్పి కొట్టారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కలిసి పనిచేశామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రమణ అకేపాటి, వెంకటప్రసాద్ శెట్టిపల్లి, చందు పాలకాటి, ప్రసాద్ కొండా, సంపత్ ముత్యాల, తుంగా రమణయ్య,రెడ్డిపల్లి మహేష్ బాబు,చార్లెస్ మరి యు సాయి గజ్జల పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని వరికుంట్ల యానాది కాలనీలో ఉన్న ఒక నిరుపేద కుటుంబానికి వివేకానంద ఫౌండేషన్ సంస్థ అండగా నిలిచింది. వివరాలిలా ఉన్నాయి... కల్లూరి నాగులు (20) అనే అమ్మాయికి బాల్యవివాహం చేయటం వల్ల కుటుంబం మీద అవగాహన లేకపోవడంతో ఐదు మంది పిల్లలకు జన్మనిచ్చింది. భర్త త్రాగుబోతు కావటం వల్ల పిల్లలను పోషించలేక బతుకు భారమై తాను తనువు చాలించింది. ఆమె తల్లి పోలమ్మ అనాథలైన ఆ పిల్లల ను పెంచటానికి పడే దీని పరిస్థితిని చూసిన వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి వారికి రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచా రు. పిల్లల చదువుబాధ్యతలను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కూటమి విజయంపై హర్షం...

విశాలాంధ్ర -కడప : ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్స్ గగ్గటూరు. కమల్ బి,సౌజన్య,సుధ, మహేశ్వరి, విజయశ్రీ,అబ్బరాజు. సుప్రజ మరియు నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్స్ గగ్గటూరు. కమల్ బి,సౌజన్య,సుధ, మహేశ్వరి,విజయశ్రీ మాట్లా డు తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అకండ మెజార్టీతో అత్యధిక స్థానాల్లో గెలుపొంది ప్రభుత్వా న్ని ఏర్పాటు చేయనున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ,కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ నూతన ప్రభుత్వం కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తుందని, ప్రస్తుత ప్రభుత్వం న్యాయం చేస్తుందని మాకు నమ్మకం ఉంది .దశాబ్ద కాల నిరీక్షణకి ప్రస్తుత ప్రభుత్వం న్యాయం చేస్తుందని సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దేవరకోనలో చోరీ యత్నం విఫలం

విశాలాంధ్ర - లింగాల: లింగాల మండలం వెలిదండ్ల పంచాయతీ పరిధిలోని దేవరకోనలో చోరీకి యత్నించి విఫలమైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... వెలిదండ్ల పంచాయతీ పరిధిలోని దేవరకోనలో ప్రాచీన కాలం నాటి వరదరాజ స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయంలో ఇటీవల భక్తి కార్యక్రమాలకు నిర్వహిం చారు. స్వామివారికి కానుకలు సమర్పించుకున్నా రు. ఇదే అదునుగా భావించిన కొంత మంది దుండగు లు శనివారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయం లో హుండీకి అమర్చిన వలయాన్ని పగల గొట్టారు. అనంతరం హుండీని ఆలయం సమీపం లోని ఓ పొలం వద్దకు ఎత్తుకెళ్లారు. హుండీని పగల గొట్టేం దుకు వీలు కాకపోవడంతో అలాగే వదిలేశారు. ఆదివారం ఉదయం కొంతమంది భక్తులు ఆలయం వద్దకు వెళ్లారు. హుండీని ఎత్తుకెళ్లిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశా రు. గ్రామస్తులు హుండీని స్వాధీనం చేసుకున్నారు. హుండీని తెరవగా రూ.96 వేలు నగదు, ఒకటిన్నర తులం బంగారు అలాగే ఉంది. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నా రు. చోరీకి ఎత్తించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృ తం కాకుండా పోలీస్ యంత్రాంగం మరింత పటిష్టమైన భద్రత కల్పించాలని వారు కోరారు.

ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణం లోని ఎస్టీయు భవన్ లో నిర్వహించిన ఎస్టీయు 78 వ ఆవిర్భావ దినోత్సవం సం దర్భంగా ఎస్టీయు జెండా ఆవిష్క రించి ఉపాధ్యాయ ఉద్యమ పితా మహులు స్వర్గీయ వీణా విజయ రామరాజు, మగ్దూం మొహి యుద్దీన్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీయూ అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని తెలిపారు. ఎన్నో చారిత్రాత్మక ఉద్యమాలకు సారథ్యం వహించిందని అన్నారు. సౌభాగ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి గొప్పదని అన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్, ఇంక్రిమెంట్లు, డిఏ, హెచ్ఆర్ఏ, ఎఏయస్, పదోన్నతుల సాధనలో ఎస్టీయు కృషి ఎనలేనిద న్నారు. నూతన ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపట్ల దృష్టిసారిం చాలన్నారు. సిపిఎస్ రద్దు,117 జివో రద్దు చేయడంతో పాటు,గత పీఆర్సీ, డిఎ బకాయిలు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివికృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, చంద్రహాస రెడ్డి, పి.రత్నస్వామి, బి.సుబ్బారెడ్డి, బాలరాజు, వాకా చంద్రశేఖర్, కుళ్లాయప్ప, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, కుళ్లాయప్ప, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, అబ్దుల్ హుసేన్, శివారెడ్డి, మండల కార్యవర్గసభ్యులు జయరామిరెడ్డి, రవీంద్రబాబు, బాలఓబయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-రామాపురం: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున రాయచోటి టిడిపి శాసనసభ్యుడుగా మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గెలుపొందాలని తమ కోరికలు నెరవేరాయని ఆది వారం చిట్లూరు పం చాయితీ టిడిపి పార్టీ నాయకు లు కార్యకర్తలు. అభిమా నులు. అనంతపురం గంగ మ్మ తల్లి ఆలయం ఎదుట 101 టెంకా యలు కొట్టి మొక్కులను చెల్లిం చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి శాసనసభ్యునిగా గెలుపొందడంతో ప్రజలు తమ ముక్కులను తీర్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు.

హనుమాన్ చిత్రపటం ఏర్పాటు

విశాలాంధ్ర-చెన్నూరు : చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చెన్నూరులోని ఆసనం దగ్గర శ్రీ హనుమాన్ 15 అడుగుల చిత్రపటాన్ని బిజెపి కో కన్వీనర్ టి భరత్ రెడ్డి, బీజేవైఎం జనరల్ సెక్రటరీ బి.వీర ప్రతాపరెడ్డి లు ఏర్పాటు చేశారు. అలాగే ప్రధానమంత్రి ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా యువకుల కు, అక్కడున్న వారందరికీ స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా మోడీ నెహ్రూ సరసన నిలిచాడని పేర్కొన్నా రు. ప్రజలకు ఇంకా ఎన్నో మంచి కార్యక్ర మాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని, మోడీ గారు మళ్ళీ ప్రధానమంత్రిగా నాలుగ వసారి కూడా ప్రమాణస్వీకారం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ శివారెడ్డి, కాశి విశ్వనాధ్, కాశి, కాశిం, బి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర

విశాలాంధ్ర-గాలివీడు: భక్తుల పాలిట కల్పవల్లిగా, కొలిచిన వారికి కొంగు బంగారమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మండలంలోని నూలివీడు గ్రామంలో వెల సిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర శని వారం సద్దల కూడు నైవేద్యంతో ప్రారంభమై సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్ధరాత్రి చక్కభజనలు, కోలా టం వంటి నృత్యాల మధ్య విద్యుత్ దీపాలతో అలంకరించిన చాందినీ బండ్ల గ్రామోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెల్లవారు జామున మహిళలు బోనాల రూపంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా ఇరుగులమ్మ మాత తిరుణాల

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం గ్రామ శివారులోని పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీ ఇరుగులమ్మ మాత అమ్మవారి తిరుణాల ఆది వారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ, హోమాలు, సహస్రనామార్చన, కుంకు మార్చన, ఆకు పూజ వంటి పూజా కార్యక్ర మాలను నిర్వహించినట్లు ఆలయ అర్చకులు టి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడులను చెల్లించుకున్నా రు. మరికొందరు భక్తులు అమ్మవారికి కాయ కర్పూరాలను సమర్పించి కర్పించుకొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించా రు. అంతేకాకుండా రాత్రి 9 గంటలకు గాలివీడు కళాకారులచే సాసవల చెన్నమ్మ కథను ప్రదర్శిస్తున్నారని ఆలయ అర్చకులు వెంకటరమణ తెలియజేశారు.

భగవద్గీత "సమ్మర్ క్యాంప్ "కు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గత 20 రోజులుగా ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో "సమ్మర్ క్యాంప్ " భగవద్గీత శ్లోక పఠనం అను కార్యక్రమం నిర్వహించారు, అందులో భాగంగా ఎంపికైన విద్యార్థులు ప్రొద్దుటూరు నందు ఇస్కాన్ వారు "స్పెషల్ క్యాంపు" ను ఏర్పాటు చేసినారు. ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి స్థానిక అమ్మవారి శాల నుండి నగర పంచాయతీ కార్యాలయం వరకు ఊరేగింపుగా హరినామ సంకీర్తన చేసుకుంటూ అక్కడనుండి ప్రత్యేక వాహనాల ద్వారా ప్రొద్దుటూరు నగరానికి కదిలి వెళ్లారు.

మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కోల్పోవడం తో నైతిక బాధ్యతుల వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లుగా కమలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి వరప్రసాద్ రెడ్డి కి మార్కెట్ యార్డ్ చైర్మన్ తమ రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ పుల్లారెడ్డి మాట్లాడుతూ తమకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చిన వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి కమలాపురం మాజీ శాసనసభ్యులు పి రవి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జర్నలిస్టులకు స్ఫూర్తి రామోజీరావు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మీడియా దిగ్గజం రామోజీ రావుకు పట్టణంలోని సీఎస్ఆర్ కాంప్లెక్స్ లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగసముద్రం ఎంపిటీసీ కలవకూరి రమణ మాట్లాడుతూ రామోజీరావు మరణం రాష్ట్రానికి తీరనిలోటని ఆయన మీడియా, పత్రికా రంగాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రామోజీరావు జర్నలిస్టులకు స్ఫూర్తి అన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో చెరుకూరి చిన్నరాయుడు, కలవకూరి నడిపి వెంకటసుబ్బయ్య, కల్వకూరి రమేష్, పాపయ్య, సుబ్బయ్య, కేశవ, నాయబ్, శ్యాంబాబు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

అద్నాన్ మృతదేహానికి నివాళులు అర్పించిన యంయల్ఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వీరబల్లిలో ప్రమాదవశాత్తు రాయ చోటి పట్టణం, నాయబ్ సాబ్ వీధి కి చెందిన కామ్రేడ్ షకీల్ కుమా రుడు అద్నాన్ ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతిచెందారు. విష యం తెలుసుకున్న రాయచోటి యంయల్ఏ మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అద్నాన్ మృతదేహా నికి నివాళులు అర్పించారు. కామ్రేడ్ షకీల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కామ్రేడ్ కుటుంబానికీ ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే అద్నాన్ కు ప్రభుత్వం నుండి వచ్చే ప్రయోజనాలు అందేవిధంగా కృషి చేస్తానని, తనవంతు సహాయసహకారాలు అందిస్తానని భరోసానిచ్చారు.

ఎమ్మెల్యేను కలిసిన రేకలకుంట గ్రామస్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేకుల కుంట గ్రామ ప్రజలు మైదుకూరు ఎంఎల్ఏ పుట్టా సుధాకర్ యాదవ్ ను ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చాలు శాలువాతో సత్కరించారు. రేకలకుంట గ్రామ విషయాలు సమస్యలపై వారి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో శాసనసభ్యులుగా తను బాధ్యతలు చేపట్టి అన్ని గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రతి గ్రామ సమస్యలను పరిష్కరించి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలు అభివృద్ధికి కృషి చేస్తానని, తన గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్త, నాయకులను ప్రత్యేకంగా దిష్టి పెట్టుకొని వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారికి తెలిపారు. బ్రహ్మంగారిమఠం మండల వాసిగా ప్రత్యేకంగా దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివ యాదవ్, నాగేంద్ర రమేష్ నాయుడు గురవయ్య కొత్తూరు పాతూరు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి మఠం టౌన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు. టిడిపి నాయకులను సన్మానించిన రెండు గ్రామ ప్రజలు మండల కేంద్ర పరిధిలోని కొత్తూరు పాతూరు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి మఠం టౌన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి లను ఘనంగా ఆ గ్రామస్తులు సన్మానించారు.

యర్రగుంట్లలో కూటమి శ్రేణుల సంబరాలు

మోదీ మూడవదఫా ప్రమాణస్వీకారంపై స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భారతదేశ ప్రధానిగా నరేంద్రమోదీ మూడవసారి ప్రమాణస్వీకారం చేయడం పట్ల స్థానిక నాలుగు రోడ్లకూడలిలో భాజపా, తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా వారు మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి, ఏపీ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు సి.గోవర్ధన్‌రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు డా.సి.రాజేష్‌రెడ్డి ఆదేశాల మేరకు భాజపా మండల బాధ్యులు మేకల జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ దేశానికి నరేంద్రమోదీ మూడవ సారి ప్రధాని కావడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంత విన్న తనివి తీరనిది మహాభారతం

విశాలాంధ్ర- రామాపురం: ఎంత విన్న తనివి తీరనిది మహాభారత గ్రంథమని మహాభారత య జ్ఞ కమిటీ చైర్మన్ మద్ది రేవుల రమేష్ రెడ్డి స్థలదాత పట్టాభి రెడ్డి ప్రసాద్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో మహాభారత యజ్ఞాన్ని ఆదివారం కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి. స్థల దాత తలదాత అయోధ్య పురం పట్టాభి రెడ్డి. ప్రసాద్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాభారత యజ్ఞం ఆదివారం నుంచి 18 రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకు పగులుపూట తిరుపతి వాస్తవులు కౌసల్య గారి హరికథ. చేపడుతుందన్నారు. అలాగే రాత్రి పూట శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి బృందం పిల్లేరు వారిచే నాటక ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మహాభారత గ్రంధాన్ని రాయలసీమ ప్రాంతంలో 18 రోజులపాటు మహాభారత యజ్ఞంగా రోజు హరికథ పౌరాణిక నాటక ప్రదర్శనలు చేస్తూ ఇప్పటివరకు 13 పూర్తి చేసి 14 మీద మహాభారత విజ్ఞాన్ని కార్యక్రమాన్ని రామాపురంలో అన్ని వర్గాల ప్రజల అభిమానులతో యజ్ఞాన్ని నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ మహాభారతం వ్యాస జననముతో హరికథ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆదివారం ఉదయం యాదశాలలో కలిసి గణపతి పూజ శ్రీకృష్ణ ద్రౌపతి సమేత పాండవులు పోతురాజు విగ్రహాలకు పలు రకాల పూజలు .జపాలు. హోమాలు. కమిటీ సభ్యులు నిర్వహించారు.

విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండల పరిధిలోని పిఎన్ కాలనీ గ్రామం ఊటుపాలెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లం వెంకటరమణ నాయుడు, కొండమర్ల రామచంద్ర, కొండమర్ల చంద్ర లు ఇచ్చిన విందు కార్యక్రమానికి ఆదివారం రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఊటుపాలెంలో వెలసిన అనంతపురమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశేష జనావాహిని తో రాంప్రసాద్ రెడ్డికి టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు టపాసులు పేల్చుతూ పూలమాల లు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్త ల ప్రేమ అనురాగాలు ఎనలేని అన్నారు ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు .నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు . రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు,గోపాల్, టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి ,బల్లెం,శ్రీరాములు నాయుడు, బల్లెం సతీష్ ,బల్లెం వెంకటేశ్వర్లు నాయుడు, శివ ప్రసాద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగేశ్వర్ నాయుడు, మట్టి శ్రీనివాసులు నాయుడు, సుబ్బరాజు యాదవ్,బొడ్డు భాస్కర్ ,పోలు సూరి, పోలు సిద్దయ్య ,పోలు రెడ్డప్ప, బసిరెడ్డి, నాగిరెడ్డి ,శేషాద్రి రెడ్డి, హేమంత్ కొండమల్ల వెంకటాద్రి, శివారెడ్డితదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డిని కలిసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని ఆదివారం పిఆర్టియు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లమల రామాంజులు ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు సాధించడం తో హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలియజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయ సమస్యలపై తక్షణ పరిష్కారం చూపు తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛంతో శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి శ్రీరాములు వెంకటరామ రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలం లోని మల్లూరు అవే రోడ్డు పై శ్రీరాంగనగర్ రాయచోటి మదనపల్లి అవే దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలై నట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు వెళితే పెదమండ మండలం కలిచర్ల గ్రామ పంచాయతీకి చెందిన ఎర్రగడ్డ వాండ్ల పల్లెకు చెందిన చల్లపల్లి గంగులయ్య 58 మరదలు చల్లపల్లి నాగరత్నమ్మ 45 నాగరత్నమ్మ మనవ రాలు తను ఎనిమిది సంవత్సరాల అమ్మాయి ద్విచక్ర వాహనంపై మల్లూరు నుండి కంచర్ల వైపు వెళుతుండగా రాయచోటి నుంచి బెంగళూరు వెళు తున్న నెంబరు గల కారు వెనుక వైపు నుండి ఢీకొనడంతో ముగ్గురికి పోలీసులు తెలిపారు స్థానికులు సహాయంతో 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి నాగరత్నమ్మను తిరుపతి ఆసుపత్రికి పంపించి నాగరత్నమ్మ భర్త అయినా రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విజయానికి సహకరించిన రాష్ట్ర టిడిపి కార్యదర్శిని కలసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించడానికి అన్ని విధలు గా సహకరించినందుకు కృతజ్ఞతగా ఆదివారం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగా ముస్తాక్ హుస్సేన్ నివాసానికి వెళ్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముస్తాక్ హుస్సేన్ కూడా సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఏ గా విజయం సాధించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు వచ్చి జిల్లా లొ పలు ప్రాంతాల్లో పార్టీ ఆదేశాలా మెరుగైన విజయాన్ని సహకరించినందుకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముస్తాక్ హుస్సేన్ ఇచ్చిన విందు లొ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు, గాలివీడు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, టిడిపి నేతలు రాహుల్‌రెడ్డి, రమణ రెడ్డి, వాతన్ సలీం, మహేష్‌ఫిరోజ్, అజీమ్, మహబూబ్ అలీ, అక్బర్, ఫయాజ్, అశ్రఫ్ అలీ జాకిర్, తదితరులు పాల్గొన్నారు.

... అచ్చెన్నాయుడు, నాదెండ్ల

(మొదటి పేజీ తరువాయి) నిజాయితీగా కష్టపడి పనిచేసి విజయాన్ని సాధించిన మీ కష్టం వృధా కాదని పార్టీలలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి, విశాల్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జనసేనపార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి,కో కన్వీనర్ పగడాల వెంకటేష్, చంద్రశేఖర్,అలం రమేష్, వరికూటి నాగరాజు, తదితరులు కలసి అచ్చెన్నాయుడుకు, నాదెండ్ల మనోహర్ కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



బ్రహ్మంసాగర్ నీరు అందక..

అలమటిస్తున్న కార్మికులు, ఉద్యోగులు

మోటార్లలో బురద నీరు బయటికి- ఫిల్టర్ చేసిన ప్రయోజనం శూన్యం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలో బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో అడుగంటిన నీరు. బద్వేల్ మున్సిపాలిటీకి తరలించే నీరును అందకపోవడంతో డబల్ మోటార్లు పెట్టి నీటిని మరోసారి తరలించి అక్కడినుంచి నీటిని శుద్ధి చేసేందుకు మిషన్ ద్వారా పంపించిన బురద నీరు బయటికి రావడంతో మిషన్ ద్వారానే శుద్ధి చేసిన బురద నీరే వస్తుందని ప్రజలు అదే నీళ్లు ఉపయోగించుకుంటున్నారు. గతంలో కూడా నీరు శుద్ధి లేదని పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు అప్పుడప్పుడే కొత్త గొప్ప పని చేయడం మల్ల ఏదో విధంగానే నీటిని బద్వేల్ పట్టణానికి పంపిస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బ్రహ్మ సాగర్ నుండి బద్వేల్ పట్టణానికి రక్షత మంచినీరు కొరకు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 110 కోట్ల రూపాయలతో నిధులు కేటాయించి ప్రజలకు రక్షిత మంచినీరు ఏర్పాట్లను చేసి బద్వేల్ పట్టణానికి పైపు లైన్ ద్వారానీరును అందించారు. ఇప్పుడు బ్రహ్మ సాగర్ లో నీరు అడుగంటడంతో మోటార్లకు నీరు అందక అక్కడ పనిచేసే సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఇప్పుడు బ్రహ్మ సాగర్ లో నీరు అడుగంటడంతో మోటార్లకు నీరు అందక అక్కడ పనిచేసే సిబ్బంది అవస్థలు పడుతున్నారు. మోటార్లను అదనంగా ఏర్పాటు చేసి మరో మోటార్ నుండి మరో మోటార్ వరకు నీటిని శుద్ధి చేసేందుకు పంపడం జరుగుతుంది. అక్కడ మురికి నీరు శుద్ధి చేసే మిషన్లకి వెళ్ల శుద్ధ నీరంతా బయటికి రావడం మిషన్లతో బయటికి పంపిస్తున్నారు. అదనంగా మోటర్లు వేసిన అక్కడ విద్యుత్ ట్రాన్స్ ఫారాలు సరి లేకపోవడంతో మోటార్ రిపేర్ వచ్చి వారానికి రెండు మోటర్లు రిపేరు వస్తూ డబ్బులు ఒక మాటకు 10000 చొప్పున ఖర్చు వస్తుందని నీటిని స్టాక్ పెట్టే విషయంలో అధికారులు కొంత నిర్లక్ష్యం చూపడంతోనే ఇప్పుడు అవస్థలు తప్పడం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నా రు. కోట్లాది రూపాయల ఖర్చు చేసిన శుద్ధ నీళ్ళు మాత్రం ప్రజలకు చేరవేస్తున్నారని శుద్ధి చేసే విషయంలో అధికారులు ప్రయత్నిస్తున్న ప్రయత్నం ఫలించడం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రహ్మంగారిమఠం మండలం వారికి కూడా ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు అందించే విషయంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొన్ని గ్రామాలకు మాత్రమే రక్షిత మంచినీరు అందుతున్నాయని కూతంత దూరంలో ఉన్న మఠం టౌను గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలోని జింకల నగర్, సాయిబాబా నగర్ కూడా నీరు పోకపోవడం బద్వేల్ కు వెళ్లే నీటిలో గొడ్ల వీడు పంచాయతీ గ్రామాలకు కూడా సరిగా అందకపోవడం తోట్లపల్లి వరకే అందుతున్నాయని అధికారులు మిగతా గ్రామాలకు నీరు అందించే విషయంలో కొంత జాప్యం జరుగుతుందని బ్రహ్మ సాగర్ నుండి అన్ని గ్రామాలకు నీరు అందే విధంగా చూడాలని గ్రామస్తులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

వరదను సత్కరించిన ఏపీజీఈఏ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డిని ఆదివారం సాయం త్రం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఎంప్లాయా స్ అసోసియేషన్ (ఏపీజీఈఏ) యూనియన్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని సత్కరించిన వారిలో ఏపీజీఈఏ తాలుగా యూనిట్ అధ్యక్షు లు ఎంపీ ప్రభాకర్ రావు, కార్యదర్శి రామచంద్రయ్య, కోశాధికారి ఎం. శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, ఆసుపత్రి సూపరిండెంట్ ఆనంద్ బాబు, హంస జిల్లా ప్రెసిడెంట్ బండి రాజారత్నం, వైస్ ప్రెసిడెంట్ ఓబులేసు, ట్రెజరర్ ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేళంగాని మాత 23వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం పరిధిలో పలుగురాళ్లపల్లె గ్రామం నందు పునీత వేళంగాని మాత 23వ వార్షికోత్సవాన్ని రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహిం చారు. మొదటిరోజు ఉదయం 9 గంటల నుండి అమగంపల్లి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ దేవరాజ్ గారి ఆధ్వర్యంలో దివ్య బలి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. రెండవ రోజున ఉదయం 9 గంటల నుండి గ్రామ పురవీధుల గుండా వెలంగాని మాత ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. దివ్యబలి పూజకు ఆర్కెస్ట్రా సింగర్స్ బ్రహ్మంగారిమఠం మండల టిడిపి అధ్యక్షులు చెన్నపల్లి సుబ్బారెడ్డి, రెండవ రోజు రాత్రికి ఆర్కెస్ట్రా పలుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మార్తమ్మ జయన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ టీచర్. దాతలుగా సహకరించారు. చిన్న బండ, పెద్ద బండ, వృషభ రాజము లచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. పెద్ద బండ లాగిన వృషభ రాజములకు బహుమతుల దాతలు మొదటి బహుమతి పుట్టా సుధాకర్ యాదవ్, రెండో బహుమతి చెప్పలి వెంకటేశ్వ ర్లు, రమణా రెడ్డి, నాగరాజు, మూడవ బహు మతి పుట్ట పెద్ద పోలమ్మ, నాలుగో బహుమతి కీర్తిశేషులు దుగ్గన బోయిన సుబ్బయ్య కుమారుడు సుబ్బా రావు, సింగసాని సిద్దయ్య, ఐదో బహుమతి బసిరెడ్డి సిద్దారెడ్డి, ఎఆర్ కానిస్టేబుల్, చిన్న బండ బహుమతి దాతలు: మొదటి బహుమతి కొర్రపాటి ప్రభా కర్, రిటైర్డ్ వార్డెన్, రెండవ బహుమతి గద్దం శివ కండక్టర్ కుమారుడు సాయి, మూడవ బహుమతి స్వామి దాసు కుమారుడు కిరణ్ కుమారుడు పలుగురాలపల్లి వేలంగని మాత తిరుణాల కమిటీ ఆధ్వర్యం లో రిటైర్డ్ టీచర్ వెంకటే శ్వర్లు, బసిరెడ్డి బాలదుగ్గిరెడ్డి, దేవినేని బుజ్జి, రమణారెడ్డి, బహుమతులు ప్రధానం చేశారు. పై కార్యక్రమంలో అన్నీ కూడా గ్రామ ఉపదేశి ఎర్రంపల్లి జయరాజు మరియు పలుగురాళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో సహకరించినటువంటి దాతలకు శాలువా పూలమాలలతో సత్కరించి ఘనంగా సత్కరించారు.

మద్యం అక్రమాల సూత్రధారులను వదలొద్దు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బేవరేజెస్ కార్పొ రేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిపై ఐదు సంవత్సరాలలో మ ద్యం కొనుగోళ్లపై జరిగిన అక్రమాలపై సీఐడి కేసు నమోదు చేసిందని, కానీ ఈ కేసులో అసలు సూత్ర ధారులైన మాజీ ముఖ్య మంత్రి జగన్‌మోహ న్ రెడ్డిని, మాజీ ప్రభు త్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిలు అసలైన సూత్రధారులని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చాపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ మద్యం తయారీ కొనుగోళ్ళు, సరఫరా, విక్రయాలు అన్నింటిని అధికారం అడ్డం పెట్టుకొని దాదాపు 5సంవత్సరాలలో 20వేల కోట్లు ప్రభుత్వ సొమ్మును కాజేయ డమే కాక ఈ ఐదు సంవత్సరాలలో దాదా పు 5వేల మంది నాసిరకం మందులు త్రాగి మరణించారని అన్నారు. వీరి పైన ఆధార పడిన కుటుంబాలె రోడ్డుపాలైనాయ న్నారు. చిన్న చిల్లర దుకాణాలు వద్ద కూడ డిజిటల్ లావాదేవీలు ఉంటాయని, గత ఐదు సంవత్సరాలలో 1,24,000కోట్ల మద్యాన్ని అమ్మి గత ప్రభుత్వం భారీ దోపి డికి పాల్పడిందని అన్నారు. ఈ కుంభ కోణంపై విచారించాలంటే సీఐడి ఎంక్వొ రి చేసి ప్రభుత్వ సొమ్మును పేద ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ప్రభుత్వా ధికారుల ను, జగన్‌మోహన్ రెడ్డిని, సజ్జల రామ కృష్ణారెడ్డిని శిక్షించవలసిందిగా కోరారు.

టీడీపీ వైపు మేడా చూపు

(మొదటి పేజీ తరువాయి) రైల్వేకోడూరు లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థి అయిన అరవ శ్రీధర్ విజయానికి కృషి చేశారు. రాజంపేట లోని తన వర్గీయులను సుగవాసి చెంతకు పంపి మద్దతుగా నిలబెట్టారు. ఇదే సమయంలో మేడా మల్లికార్జున రెడ్డి తన అనుచరులను తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేలా ఆజ్ఞాపించి సుగవాసి బాలసుబ్రమణ్యం చెంతకు పంపించారు. ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని నమ్మబలికి సుగవాసికి మేడా అనుచరులు విశ్వాసం నింపి శల్య సారధ్యానికి సిద్ధమాయ్యారు. పక్కనే ఉండి గోతులు తీసి సుగవాసి ఓటమికి కారణమయ్యారని, ప్రచారంలో ఓటర్లుకు డబ్బులు పంచుతామని సుగవాసి వద్ద తీసుకున్న డబ్బులు సైతం పూర్తి స్థాయిలో పంపిణీ చేయలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా మేడా సూచనలు మేరకే జరిగినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇంత చేసిన మేడా మల్లిఖార్జున రెడ్డి తిరిగి తెలుగు దేశం పార్టీ లోకి రావడం తెలుగు తమ్ముళ్లు జీర్ణించుకోలేక మేడా ఏర్పాటు చేసిన బ్యానర్లు మరుసటి రోజు ఉదయాన్నికల్లా తొలగించి మేడా రాకపై ఉన్న వ్యతిరేకతను వెలిబుచ్చారు. మేడా వైసీపీ లోనూ, టీడీపీ లోనూ ఎమ్మెల్యేగా రాజంపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అంటూ ఏమీ లేకపోవడం, పైగా ఆయన హయాంలోనే వైద్య కళాశాల మదనపల్లికి., జిల్లా కేంద్రం రాయచోటికి తరలిపోవడం, ఇసుక దందా కారణంగా అన్నమయ్య డ్యామ్ తెగిపోవడం మేడాకు తీవ్ర వ్యతిరేకత తీసుకోచ్చాయి. అంతేకాక భూ కబ్జాలు వంటి అనేక ఆరోపణలు బహిరంగంగానే ఎదుర్కొన్నారు. ఇలాంటి నేపథ్యంలో ఏ మాత్రం ఉపయోగం లేని వ్యక్తి తెలుగు దేశం పార్టీ లోకి రావడం పార్టీకి ఉపయోగం లేకపోగా ప్రజలలో వ్యతిరేకతను తీసుకొస్తుందని తెలుగు తమ్ముళ్లు సామాజిక మాధ్యమాలలో బహిరంగంగా చర్చలు జరుపుతున్నారు. ఐతే, బ్యానర్లతో మొదలైన ఈ వివాదం ఎప్పటికి ముగుస్తుందో., ఎప్పుడు తెలుతుందో వేచి చూడాలి.!

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని రామయ్యపాలెం ఎస్టీ కాలనీకి చెందిన గంగులయ్య కుమారుడు రఘు, రామచంద్రయ్య కుమారుడు శ్రావణ్ కుమార్ ఇద్దరు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.వీరిలో రఘు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందాడు.మృతి చెందిన సంఘటన తెలుసుకున్న వైసిపి సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు.అనంతరం కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ భాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ఆందోళన చెందవద్దని వారికి భరోసా ఇచ్చారు.అదేవిధంగా గాయాలకు గురైన శ్రావణ్ కుమార్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు.జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, వైసిపి గిరిజన సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య తదితరులు భాదితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

ప్రమాదవషత్తు విద్యార్థి మృతి

విశాలాంధ్ర- వీరబల్లి : వీరబల్లి మండలం లోని పుల్లగూర గండిలో ప్రమాదవశాత్తు నీటిలో పడి విద్యార్థి అద్నాన్ (14) మృతి. సెలవు రోజు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రకు వెళ్లి మృతి చెందిన విద్యార్థి. మృతుడు రాయచోటి పట్టణంలోని నాయబసాబ్ వీధికి చెందిన టైలర్ షకిల్ కుమారుడు. మృతుడు పదో తరగతి చదువుతున్నట్లు సమాచారం. ఇంట్లోని పెద్ద కొడుకుకి కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతా

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు ఎవరూ చేయ కూడదని చెప్పారని, కేవలం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలు తనకు 23వేల ఓట్లు మెజార్టీ ఇచ్చారని, తనకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారని కేవలం 11సీట్లు సాధించారంటే ఎంత దుర్మార్గమైన పాలన ప్రజలకు అందించారో తేలిందన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తనను ఎవరైనా నేరుగా వచ్చి కలవచ్చు అని తెలిపారు. 2019 ఎన్నికల్లో టీడీపీ 23సీట్లు సాధించి ప్రతిపక్షంలో నిలిచిందని, నేడు వైసీపీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా కూడ లేదని అన్నారు. రానున్న 5సంవత్సరాలలో ప్రజలకు సుపరిపాలన అందిస్తూ అటు రాష్ట్రాన్ని ఇటు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి విజయోత్సవ సంవత్సరాలు

విశాలాంధ్ర -రాజంపేట: నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఎన్డీయే కూటమి నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.భారీ బాణాసంచా కాల్చి స్వాగతం పలికిన ఎన్డీయే నేతలు స్థానిక నేతలుతో కలిసి కేక్ కట్ చేసి ఎన్డీయే కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నందలూరు మండలంలోని నాయకులకు కార్యకర్తలకు తమ ప్రభుత్వంలో నందలూరు మండలం లోని అని సమస్యలు పరిష్కారం అయేలా చొరవ తీసు కుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల నాగిరెడ్డి పల్లె గ్రామ మేజర్ సర్పంచ్ జంబూ సూర్య నారాయణ.బీజేపీ నాయకులు మస్తనయ్య. హిమగిరి. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య .నందలూరు సర్పంచ్ మోడబోతుల రాము. నాగిరెడ్డిపల్లె గ్రామం పార్టీ అధ్యక్షుడు గంధం శెట్టి గంగాధర్ .మండలం తెదేపా యువ నాయకుడు సురేష్ .షేక్ మౌల. మహర ఖాన్. తుమ్మాది శివ. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిల్ల సుబ్బరాయుడు .వక్ఫ్ బోర్డు మాజీ కార్యదర్శి అమీర్ సయీద్. బీజేపీ మండల అధ్యక్షుడు మురళీ. జనసేన నాయకులు వాసు. మండల జనసేన నాయకులు ఆకుల చలపతి. స్థానిక నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు శ్రీ మంచాలమ్మ తిరుణాల

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని ముడుం పాడు గ్రామపంచాయతీ పించా కుడి కాలువ గట్టు పైన వెలసిన ముడుంపాడు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ దేవత తిరుణాల మహెూత్సవము నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తిరుణాల మహెూత్సవంలో భాగంగా ఆదివారం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి అభిషేకం, పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఆలయంలో హెూమం పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకు అన్నదాన కార్యక్రమం 9 గంటలకు హరికథ కాలక్షేపం అనంతరం చాందిని బండ్లు ఆలయ ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అన్నమో రామచంద్రా...

రోజురోజుకు పెరుగుతున్న బియ్యం ధరలు -ఆకలి కేకలు తప్పవంటున్న పేదలు

విశాలాంధ్ర- పులివెందుల: ఈ ఏడాది బియ్యం ధరలు విపరీతంగా పెరిగా యి. ఎన్నడూ లేని విధంగా పెరిగిన ఈ ధరలు సామా న్యులు, పేదలకు పెనుబార మ వుతున్నాయి. ప్రస్తు తం మార్కెట్లో బస్తా (48 కిలోలు) రూ.2800లు పలుకుతున్నాయి ఈ లెక్కన కిలో 58 రూపాయలు చొప్పున ధర పలుకుతోంది. దీన్నిబట్టి చూస్తే కరువు కాలం నాటి అన్నమో రామచంద్రా అంటూ అల మట్టించాల్సి వస్తుందని పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు విపరీతమైన వర్షాలు మరో వైపు వర్షాభావ పరిస్థితులు నెలకొనడం తో వరి సాగు గణనీయంగా తగ్గింది. దీంతో మున్ముందు బియ్యం కొరత తీవ్రస్థాయిలో ఏర్పడే అవకాశం ఉన్నట్లు సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ఆకాశాన్నంటిన బియ్యం ధరలు పేదలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పుడే ధరలు ఇలా భగ్గుమంటుంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుం టేనే జంకు కపుడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బియ్యం ఎగుమతులను భారత్ నిషేధించడంతో ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా పడిందని పలువురు పేర్కొంటున్నారు. దీనివల్ల బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. వివిధ కారణాలవల్ల దేశంలోనూ బియ్యం ధరలు పైకి ఎగబాగుతున్నాయి. ఫలితంగా ప్రజలపై పారం పడుతోంది. ధరలు తగ్గించాలని బియ్యం పరిశ్రమ వ్యాపార వర్గాలకు కేంద్రం ఇటీవల ఆదేశాలు ఆదేశించినట్లు సమాచారం ఈ ఏడాది వర్షాలు వరదలు రావడంతో వరి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అలాగే అధికంగా రసాయ నిక ఎరువులు వాడటం వల్ల నేల సహజ స్వభావం దెబ్బతింటోంది. దీంతో ఉత్పత్తి పడిపోయిందని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా వరి పంటకు తెగుళ్లు ఎక్కువ కావడంతో అధిక దిగుబడి నుంచే రకాలను రూపొందించడం నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపర చడం ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఉత్పాదకతను పెంచవచ్చనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది

గిట్టుబాటు ధర ఏదీ: అన్నదాతలు కష్టనష్టాలకు ఓర్చి వరి సాగు చేసిన గిట్టుబాటు ధర లభించలేదని సాగు రైతులు పేర్కొంటున్నారు. ఉత్పత్తి తక్కువగా ఉండటం, ఎరువులు పురుగుల మందుల ధరలు ట్రాక్టర్లు సహా పలు యంత్రాల బాడుగ పెరగడం వల్ల పెట్టుబడి ఖర్చు తడిసి మోపెడవుతోందని రైతులు తెలిపారు. అదే స్థాయిలో మద్దతు ధర లేకపోవడం సమస్యగా మారింది దీంతో కొంతమంది రైతులు వరికి బదులుగా వ్యాపార వాణిజ్య, ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. గిట్టుబాటు ధర లేకపో వడంతో కొన్నిచోట్ల పంట విరామం ప్రకటిం చిన సంద ర్భాలు ఉన్నాయని సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. వరి సాగు కు సంబంధించి యాంత్రికరణ ప్రభుత్వ ధాన్యాన్ని కొనుగోలు చేయ డం అంశాలు ఉన్నప్పటికీ సరైన గిట్టుబాటు ధర లభించినప్పుడు వ్యవసాయ మంతా నిరుపయోగమ య్యే అవకాశం ఉంది.

వ్యాపారుల కిరికిరి: బియ్యం విక్రయాల లో వ్యాపారులు కిరికిరి చేస్తు న్నారు. కొంతమంది వ్యాపారులు బియ్యం కొరత సృష్టించి కల్తీ బియ్యం విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రేమ జంట మృతి

విశాలాంధ్ర - మదనపల్లి :ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రేమికులు మృతి చెందినట్లు ములకల చెరువులో ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. దేవలచెరువుకు చెందిన నరేంద్ర(25) ఎద్దుల వారిపల్లెకు చెందిన సి.రాణి(17) లు కొంతకాలంగా ప్రేమించు కుంటున్నారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో వారి ప్రేమను ఇరువురి ఇంట్లో ఒప్పుకోలేదు. దీంతో ఆ ప్రేమ జంట శనివారం బత్తలాపురం అడవిలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిని ఎస్ఐ మదనపల్లె సర్వజన బోధనాస్పత్రికి తరలించగా, పరీక్షించిన డాక్టర్లు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతున్న ఇద్దరి ప్రేమికుల పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందారు. ఈ మేరకు మొలకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విభిన్న ప్రతిభావంతుల విద్య పై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-గుర్రంకొండ : విభిన్న ప్రతి భావంతుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని గుర్రంకొండ మం డల ఎంఈఓ సురేంద్రబాబు మరియు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురుం కొండ పరిసర ప్రాంతాల పిల్లల కోసం బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిం దని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు ఇంటికి పరిమితం కాకుండా వారిలో మానసికంగా శారీరకంగా అభివృద్ధిని తీసుకురావాలని ఉద్దేశంతో డిఇఓ శివప్రసాద్ రెడ్డి ఐఈకో కోఆర్డినేటర్ జనార్ధన్ ఆదేశాల మేరకు ప్రతి విభిన్న ప్రతిభ వంతు పిల్లలకు బడిలో చేర్చి ఎన్రోల్మెంట్ చేయుటకు ప్రాధాన్యత అందిస్తున్నారు. మండల జీకే ఉమాదేవి జీకే మినపరమారిలు ఇంటింటి సర్వేలు చేపట్టారు. చదువుకు దూరంగా ఉన్నవారికి చేర్చిన తర్వాత వాడికి ప్రభుత్వం తరుపున వచ్చే సంక్షేమ సదుపాయాలు పథకాలు రాయితీలు అమలవుతున్న శిక్షణ తల్లిదండ్రులకు వివరించారు. మే ఒకటి నుంచి జూన్ 9 వరకు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి మండలం హెడ్ క్వార్టర్లు ఒక భవిత కేంద్రం ఉంటుందని దివ్యంగా పిల్లలకు ఉచిత ఉపకారణ ప్రతి నెల 300 చొప్పున రవాణా బద్దం భత్యం ,ఎస్కార్ట్ అలివేన్స్‌లో క్రింద రూ.300, రూ.200,అందించడం జరుగుతుందన్నారు.

ఘనంగా ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి :ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మదనపల్లె పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ టి.వి. రెడ్డి స్మారక యస్. టి.యూ భవన్ నందు ప్రెసిడెంట్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఎస్‌టియు నేతలు సమావేశమై సంఘ పతాక ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు ఆర్‌వి. రమణ, కడియాల మురళి, కె. సుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గుట్టంకొండ నరసింహులు, బాచే లక్ష్మీపతి, బి.భూపతి, బి.మోహన్, రెడ్డెప్పరెడ్డి, జయ రామిరెడ్డి, బాలకృష్ణ, కేవి. రమణ, శివశంకర్ రెడ్డి, మదనపల్లె అర్బన్ నాయకులు వి. శ్రీనివాసులు, హరిప్రసాద్, ఖాజావలి, సమీఉద్దీన్, హరిబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో ఆదివారం ఎస్ కే ఆర్ హాస్పిటల్స్‌లో జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 66 మందికి గుండె జబ్బు ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మదనపల్లికు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్ ఆర్ భాష ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహిం చారు. శిబిరానికి హాజరైన వారికి బిపి, షుగర్, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ కౌంట్స్, 2ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించి వాటిలోని ఫలితాల ఆధారంగా రోగులకు చికిత్స, మందులు అందించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఆర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కే యం భాష, వైద్యులు డాక్టర్ ఎస్ కే యం వసీం, డాక్టర్ అస్ఫియా, తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ఐ జిఎస్ఎం చర్చిలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష ఘనంగా సత్కరించిన చర్చి సభ్యులు

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లె ఎమ్మెల్యేగా గెలుపొందిన షాజహాన్ భాష ఆదివారం పట్టణంలోని సిఎస్ఐ జెసిఎం చర్చి నందు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పాస్టర్ రెవరెండ్ డాక్టర్ సునీల్ వరకుమార్, సెక్రటరీ జేఈ భక్తవత్సలం, ట్రెజరర్ ఆనంద్, ఇతర కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు షాజహాన్ భాష ఉదయం ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యారు. ఈ మేరకు చర్చి పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం షాజహాన్ భాషను పుష్పగుచ్చం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘస్థులు పాల్గొన్నారు.

షాజహాన్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-రామసముద్రం :మదనపల్లి నియోజకవర్గం మైనార్టీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు త్వరలో ఏర్పడే మంత్రివర్గంలో మైనార్టీ మంత్రిగా అవకాశం కల్పించాలని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు అల్తాఫ్ భాష తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు మదనపల్లి నియోజక వర్గానికి ఏ ప్రభుత్వంలోనూ మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని చెప్పారు అంతేకాకుండా అనంతపురం కడప అన్నమయ్య జిల్లాల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని చెప్పారుప్రస్తుతం మైనార్టీ కోటాలో షాజహాన్ కు అవకాశం ఉందని ఈ అవకాశం అధినేత చంద్రబాబు నాయుడు షాజహాన్ కు కల్పించాలని కోరారు అన్ని విధాలుగా గత ప్రభుత్వంలో మదనపల్లి నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని చెప్పారు కార్యక్రమంలో మైనార్టీ నాయ కులు పరుపుల బాబా ఆరిఫ్ ఆదిల్ దౌలత్ చాన్ ప్యారా మస్తాన్ జనసేన నాయకులు సికిందర్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై ఉక్కుపాదం

పరిశ్రమల కోసం రైతుల దగ్గర సేకరించిన భూమిని ఆ క్రమిస్తారా

వైసీపీ అక్రమాలకు సహకరించిన అధికారుల్ని వదిలి పెట్టను

ఎవడబ్బ సొమ్మని దోచుకొంటున్నారు

తప్పుచేసినోడిపై ఎంక్వైరీ వేపిస్తా..ఏఒక్కడినీ వదలను జాగ్రత్త.

ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,మాజీ ఎమ్మెల్లే చింతల రామచంద్రా రెడ్డి,వారి అనుచరులు చేసిన భూ ఆక్రమణలు,అక్రమ ఇసుక,మట్టి, తరలింపు, అక్రమ రిజిస్ట్రేషన్ లు,సహజ వనరుల్ని దోచుకొన్న వారు, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఆయన పీలేరు నియోజకవర్గంకలికిరి మండలం ఆయన స్వగ్రామం నగిరిపల్లె లో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ పీలేరు శివారుల్లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగులు, కార్మికులు,యువత, ఉపాది కోసం వందల ఎకరాల భూమి పరిశ్రమలు నిర్మించడానికి రైతుల దగ్గర భూములు సేకరించారని,2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీలేరు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్ని ఎవడబ్బ సొత్తని దొరికిన కాడికి దోచుకొంటున్నారని దుయ్యబట్టారు. సంబంధిత అధికారులతో ఇంక్వైరీ వేపిస్తా అందరికి లాగుతా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూమి ఒక్క జాన కుడా వదలకుండా నూతనంగా ఏర్పడబోయే టీడీపీ ప్రభుత్వ ఆధీనంలో పెట్టి పేదలకు, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగ పడేలా చేస్తానని పెద్దఎత్తున ప్రతిపక్ష పార్టీ నాయకులపై విమర్శలు గుప్పించారు. ఈ నెల12న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తర్వాత పీలేరు నియోజకవర్గ పరిధిలో జరిగిన అక్రమాల్ని వెలికితీసి అందరిపై గట్టిచర్యలు తీసుకొంటా మని మీడియా కు వివరించారు. పీలేరు నియో జకవర్గంలో టీడీపీ,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, మహిళలు, అనుబంధ సంఘాలు ఎన్నికల్లో సహకరించి ఓట్లు వేసి నియోజక వర్గంలో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిపారు. మీకు మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా ప్రతిఒక్కరి సమస్య కు పరిష్కార మార్గం చూపుతాననికృతజ్ఞతలుతెలియ జేశారు.

దశాబ్దాల కాలంగా మా కాలిబాట

రాళ్ల బాటే

విశాలాంధ్ర - సుండుపల్లె : దశాబ్దాల కాలం నుండి ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది పాలకులు మారిన మేము నడిచే మా పల్లె బాటకు మోక్షం ఎప్పుడని మండల పరిధిలోని గుండ్లపల్లి పంచాయతీలోని బాట మాదిగపల్లె వాసులు తోపాటు సుండుపల్లె పంచాయతీలోని చెన్నంశెట్టి పల్లె, సాకలపల్లి, కుమ్మరపల్లె, కొత్తవడ్డెపల్లె, రవీంద్రరెడ్డి నగర్ కాలనీ, దుద్యాల కొత్తవడ్డేపల్లె, ఎగువమాలపల్లి, పోచంపల్లి, చీకటిపల్లి, ఎల్లారెడ్డిగారిపల్లె, ల ప్రజలు వాపోతున్నారు. తరాలు మారిన యుగాలు మారిన మా పల్లెలకు రాళ్లబాటేనా గతంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుకొని,తెలుగుదేశం ప్రభుత్వం,ఇప్పటి వైసీపీ ప్రభుత్వం వరకు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు, పాలనలో మౌలిక వసతులు కల్పించే ప్రక్రియలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. సంక్షేమ పథకాలు తప్ప మారుమూల గ్రామాలకు ఎటువంటి అభివృద్ధి పనులు జోలికి వెళ్ళలేదు.ఓటు వేయించుకున్న పాపానికి దళిత వాడలకు సైతం మెరుగైన రవాణా సౌకర్యం కల్పించ లేని దౌర్భాగ్య పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందని దళిత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...మండల కేంద్రానికి సమీపంలో చెన్నంశెట్టిపల్లె సమీప రోడ్డు నుంచి సాకలపల్లి, కుమ్మర పల్లె,కొత్త వడ్డెపల్లె, రవీంద్రరెడ్డి నగర్ కాలనీ, దుద్యాల కొత్తవడ్డేపల్లె, ఎగువ మాలపల్లి, పోచంపల్లి, చీకటిపల్లి, ఎల్లారెడ్డిగారి పల్లెకు వెళ్లే రహదారి దశాబ్దాల కాలం నుంచి గుంతలమయంగానే ఉంది. రాకపోకలు నిర్వహించే రహదారులు గోతుల మయంగా మ రాయి. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతునే ఉన్నారు. నూతన రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయమని పలుమార్లు వైసీపీ నేతలను కోరిన ప్రయోజనం లేదు.

రోడ్డు ప్రారంభించి.. ఆపేశారు: మూడు సంవత్సరాల క్రితం రోడ్డు పనులు పూర్తి చేస్తామని.నిధులు వచ్చాయని రోడ్డును ప్రారంభిం చారు. బడి వెనుక భాగం నుంచి రోడ్డును తవ్వేశారు.కంకర తోలి రోడ్డు వేస్తున్నామని పనులు ప్రారంభించి అర్ధాంతరంగా ఆపేశారు.కంకర వేసి రోడ్డు అపి యేడంవలన నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తారు రోడ్డుకు నోచుకోని 9 పల్లెలకు వెళ్లే రహదారి అని విన్నవించినా,సమస్య పరిష్కరిస్తామని మాటల తోనే కాలయాపన చేశారని గ్రామస్తులు మహిళలు వాపోతున్నారు.ఆటోలు కూడా పల్లెలకు రావడం లేదు.మా ఊరి నుంచి మండల కేంద్రమైన సుండుపల్లెకు ఏదైనా అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. రోడ్డు వేయమని ఎంత మంది నాయకులకు చెప్పినా లాభం లేదు. వినతి పత్రాలు కూడా అదికారులకు ఇచ్చాం. చేస్తామం టారు. కానీ ఎవరూ చేయడం లేదు. రోడ్డు బాగలేక పోవడంతో ఆటోల్లు కూడా పల్లెలకు రావడం లేదు. రోడ్డు వేసి పుణ్యం తలపిస్తున్నాయి. ఇవి పందులకు, విష సర్పాలకు ఆవాసాలుగా నిలిచాయి. ప్రధాన రోడ్ల పక్కనే గుంతలు, వర్షం వచ్చిన సమయంలో అవి జల వలయాలుగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలో ఎక్కడా పచ్చదనం కనిపించదు. దుమ్ము ధూళి అపారంగా ఉంటుంది. వాతావరణ కాలుష్యం కారణంగా స్థానికులు పలు వ్యాధులకు గురవుతున్నారు. ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. శబ్ద కాలుష్యానికి అంతు లేదు. ప్రధాన రహదారులపై కొద్దిగా ఉన్న మురుగుకాలువల్లోని నీరు ఎక్కడికీ వెళ్లదు. అలాగే నిలిచి ఉంటుంది. డంపింగ్ యార్డు నిర్మాణం పనులు నీటి మీద రాతల్లా తయారయ్యాయి. ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం నేతల హామీల మధ్యనే మాయమైంది. స్థానిక నాలుగు రోడ్ల ప్రాంతంలోని కుంట పోరంబోకు స్థలంలో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులకు అప్పట్లో మంత్రి ఆదినారా యణరెడ్డి చేసిన భూమి పూజ ఫలితం ఇవ్వలేదు. ఈ స్థలంలో తిరిగి ఆక్రమణలు ఊపందుకున్నాయి. మురుగుకాలువలను పూడుస్తూ ఈ ఆక్రమణలు కొనసాగడం గమనార్హం. ఈ స్థలంలో ఇదివరకు కొందరు నిరుపేదలు పూరిగుడిసెలు నిర్మిం చుకొని నివాసం ఉండేవారు. మున్సిపల్ కమీషనర్ భవానీ ప్రసాద్ హయాంలో వాటిని తొలగించారు. ఆక్రమదారులకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఉన్నపలంగా జేసీబీ సాయం తో కూలగొట్టారు. మరి అదే స్థలంలో నేడు ఆక్రమణలు కొనసాగుతుండడం గమనార్హం.

కలగానే రోళ్ల మడుగు నీటి పథకం

అర్ధాంతరంగా ఆగిన పైపులైన్,ట్యాంకుల నిర్మాణం- ఎన్నికల హామీలు మరిచిన పాలకులు

విశాలాంధ్ర -సుండుపల్లె : 2019 ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోయా యి. రోళ్లమడుగు నీటి పథకంతో కరవు సీమలో ప్రజల దాహార్తి తీరుస్తుందని ఎదురు చూస్తున్న ప్రజలకు నిరీక్షణే మిగులుతోంది. ఆరేళ్ల కిందట, తెలుగుదేశం ప్రభుత్వంలో వెనుక బడిన ప్రాంతా లకు కేటాయించిన అభివృద్ధి నిధుల నుంచి రూ.50 కోట్లతో రోళ్ల మడుగు నీటి పథకం మంజూరైంది. 2018 నాటికి పూర్తి కావాలన్నది లక్ష్యమైనా పనులు పూర్తి కాలేదు. కొన్ని పనులు పూర్తి కాగా వాటికి రూ.13 కోట్ల చెల్లింపులు జరిగాయి. ఆ తర్వాత గడువు దాటిపోవడంతో నిధులు నిలిచిపోయాయి. దీంతో నిధులు లేక ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. మూడేళ్లుగా నిధుల కేటాయింపుల కోసం ఎదురు చూపులే తప్ప ముందుకు అడుగు పడలేదు. రోళ్ల మడుగు పథకం ప్రారంభంలో 163 పల్లెలకు తాగు నీరు అందించడమే లక్ష్యం కాగా జీఎస్టీ రావడం, నూతన ధరల కారణంగా పనులు ప్రారంభమయ్యే సమయానికి లక్ష్యం 86 పల్లెలకు పరిమితమైంది. ఇప్పటి వరకు రోళ్లమడుగు సమీపంలో బాహుదానదిలో రెండు ఇన్ఫిల్టేషన్ బావులు, ఒక కలెక్షన్ బావిల నిర్మాణం,ఫుట్ బ్రిడ్జి నిర్మాణం మాత్రమే పూర్తయింది. విద్యుత్తు సరఫరాకు అవసరమైన విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. కొంత మేర ప్రధాన పైపులైన్ల నిర్మాణం పూర్తయింది. పది ఉపరితల ట్యాంకుల నిర్మాణం ప్రారంభమై అర్ధాంతరంగా ఆగాయి. 1700 కిలో లీటర్ల సంప్ నిర్మాణంతో పాటు సానిపాయి సమీపంలో ఒక జీఎల్ఆర్ నిర్మాణం కావాల్సి ఉంది. పొలిమేరపల్లి, చిన్నగొల్లపల్లి, మడితాడు, సుండుపల్లి, రాయవరం గ్రామాల పరిధిలో 86 పల్లెలకు ఈ పథకం పూర్తయితే నీరందుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంటింటికి తాగునీరు కులాయి ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఈ పథకం ప్రారంభమైంది. అయితే అప్పటి ఎమ్మెల్యే పార్టీ మారడంతో నీటి పథకం పనులు నిలిచిపోయాయని టీడీపి నాయకులు ఇప్పటికి విమర్శిస్తూ ఉన్నారు. మళ్లీ 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి తాగునీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించి ఎన్నికలకు వస్తామని అధికార పార్టీ నాయకులు చెప్పిన హామీలు పరిష్కరించి ఎన్నికలకు వస్తారా లేదా...! అనేది వేచి చూడాలి.

రూ.50 కోట్లతో ప్రతిపాదనలు- శ్రీనివాసులు రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ: జల జీవన్ పథకం కింద రూ. 50 కోట్ల రూపాయలతో ప్రతిపాదన లు పంపినట్లు ఆర్డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిధుల కొరత వల్లే రోళ్ళమడుగు మంచినీటి పథకం (ప్రాజెక్టు) ఆగిందని ఈ ఏడాది ఎన్నికల తర్వాత మొదలు అవ్వచ్చు అన్నారు.

టీడిపి గెలిస్తేనే తాగునీరు- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప మాట్లా డుతూ రాష్ట్రం వ్యాప్తంగా అన్ని చోట్ల సమస్యలే ఉన్నాయని ఈ సమస్యలు తీరాలంటే తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వస్తేనే తీరతాయని మండలంలో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. మొదటి విడతగా 163 పల్లెలకు తాగునీటిని అందించాలన్న సంకల్పం తో రోళ్ళమడుగు నీటి పథకాన్ని అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వంలోనే శంకుస్థాపన చేశారని మళ్లీ మా ప్రభుత్వంలోనే పూర్తి చేస్తామన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 5 సంవత్సరాల కాలంలో కనీసం పనులు చేయకపోవడం దౌర్భాగ్యం అని నీటి పథకం పూర్తి కావాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళే రెడ్డప్ప తెలిపారు.



ఝరికోన ప్రాజెక్టు కాల్వలకు మోక్షం లేదా?

సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు
ఝరికోన ప్రాజెక్టు నీరు సద్వినియోగం కోసం...మొరవ మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి కరువు ప్రాంతమైన మండల రైతుల కు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహ క ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు 14 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు ఇప్పట్లో జరికోన ప్రాజెక్టు కాలువల కు మోక్షం లేనట్టు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుండి 14 సంవత్సరాల్లో పూర్తిస్థాయి లో నిండి మొరవ రావడం రెండు, మూడు సార్లు మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగాన్టె మిగిలిపోయాయి ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి లోని ఎగువ ప్రాంతాలు అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండు పల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందిం చే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభిం చారు. 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి 14 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగు నీటి కాల్వ లు లేక ఆయకట్ట రైతులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదు సుండుపల్లి మండలం సంబేపల్లి మండలా లకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. అయితే ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అని పరువు అంటున్నారు.



కాలువల నిర్మాణం ఎప్పుడో...?: అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించు కున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకో గానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్లు పేరుతో తీసుకెళ్లిపోయారు దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచి పోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండ లంలోని రైతులకు ఎంతగానో ఉపయోగక రంగా ఉంటుంది మండలంలో చాలా గ్రామాలలోని చెరువులకు నీళు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

కూటమికి పట్టం కట్టిన వద్దిరాల ఓటర్లు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని వద్దిరాల గ్రామ పంచాయతీ లోని వద్దిరాల, గొల్లపల్లి, దన్నవాడ ఓటర్లు కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డికి పట్టం కట్టా రు. వద్దిరాల గ్రామ పంచాయతీ లోవద్దిరాలలో 1166, గొల్లపల్లి లో 656,దన్నవాడలో 655 మొత్తం 2477 ఓట్లు ఉన్నాయి. 2024 ఎన్నికలలో2177 ఓట్లు నమోదు అయ్యా యి. ఇందులో మొత్తం 125 ఓట్లు కూటమి అభ్యర్థి ఆది కి వేశారు. అందుకు గల కారణాలు లేకపోలేదు.మార్చి నెల 6 వ తేదిన వద్దిరాలలోనూతన రామాలయ ప్రతిష్ట కార్యక్ర మం జరిగింది.కార్యక్రమంనకు హాజరైన ఎమ్మెల్యే సుధీర్ కు వద్దిరాల గ్రామస్తులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను వైసీపీ కార్యకర్త ఎమ్మెల్యే కు వివరించారు. అదేదో తప్పయినట్లు కార్యకర్తపై ఎమ్మెల్యే బూతులు మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉన్నప్పటికి విచక్షణ మరచిపోయి బూతులు మాట్లాడటం గ్రామస్తులకు ఆగ్రహం తెప్పించింది. మార్చి నెల 7 వ తేది న సోషల్ ప్లాట్ ఫామ్, పత్రికలలోమరియు యూట్యూబ్ లలో సంచలనం రేపింది. ఇక కూటమి నేతలు వేంపలాకు సూర్యాపేద్దిరాజు యాదవ్, మాజీ సర్పంచ్ సింగ ణపల్లె చంద్రశేఖర్ రెడ్డి,బాలరాజు యాదవ్, సింగణపల్లె ఉపేంద్రనాత్ రెడ్డి, నిలికంఠ రెడ్డి, గురువయ్య యాదవ్, అల్లంరాజు గంగాధర్, చిన్న రాజు, హరి,లక్ష్మన్నసత్య లు ఇంటింటికి వెళ్లి అభివృద్ధి కావాలంటే ఆది కి ఓటేయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు.మండల మాజీ జడ్పీటీసీ అల్లే చిన్న చెన్నారెడ్డి, ఎంపిటిసి శారద, మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్,మాజీ సర్పంచ్ రామ గోవింద్ యాదవ్, పాపిరెడ్డి, హుస్సైన్ రెడ్డి సైతం గొల్లపల్లి, ధన్నావాడ గ్రామాలలో ప్రచారం లో ఓటర్లను ఆకట్టుకున్నారు. దింతో గత ఎన్ని కలలో వైసీపీ కి కంచు కోట అయినా వద్దిరాల గ్రామ పంచాయతీలో కూటమి దెబ్బకు ఫ్యాన్ రెక్కలు ఉడినట్లయిం ది.కూటమి నేతలు ఏ మాత్రం బేషజాలకు పోకుండా అందరు కలిసికట్టుగా ప్రచారం చేయడంతో వద్దిరాల పంచాయతీ లోని ఓటర్లు కూటమికి మెజారిటీ కట్టబెట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ ఓటర్లకు టీడీపీ రాష్ట్ర న్యాయ విభాగ కార్యదర్శి వేంపలాకు సూర్యాపేద్ది రాజు యాదవ్, రాష్ట్ర నేత కొండయ్య యాదవ్,మాజీ జడ్పీటీసీ అల్లే చెన్నారెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు సూర్యాపేద్ది రాజు, నిలికంఠ రెడ్డి, బాలరాజు, అల్లం రాజు గంగాధర్యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది సహకారంతో వద్దిరాల లో నీటి సమస్య లేకుండా చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

రోడ్డుపైనే పార్కింగ్..!!

ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర-గాలివీడు: ప్రధాన రహదారిపై ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.పట్టణ సుందరీకరణ, రహదారి విస్తరణలో భాగంగా గాలివీడు పట్టణంలో బస్టాండు నుండి గేటు నాలుగు రోడ్ల కూడలి వరకూ నాలుగు వరుసలు రహదారిగా విస్తరించారు. అందులో భాగంగా రోడ్డు మధ్య భాగంలో డివైడర్ దిమ్మెను కూడా ఏర్పాటు చేశారు. ఇంతవరకూ బాగానే వున్నా ప్రధాన రహదారికి ఇరువైపులా నివాసాల్లో వుంటున్న ఇంటి యజమానులు ఎంచక్కా తమ వాహనాలను ఇంటి ముందు రోడ్డుపై పార్క్ చేసి ప్రయాణికులను ఇక్కట్లకు గురిచేస్తున్నారు. దింతో నాలుగు వరుసలు రహదారి కాస్తా రెండు వరుసల రహదారిగా కుచించుకు పోయింది.మూడు జిల్లా సరిహద్దు ప్రాంతం కావడంతో కదిరి,రాయచోటి, కడప, మదనపల్లె, లక్కిరెడ్డిపల్లెకు రాకపోకలు సాగించే బస్సు సర్వీసులు పట్టణంలోకి ప్రవేశించగానే ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ట్రాఫిక్ సమస్యపై అనేకమార్లు పోలీసులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాహనదారులు మాత్రం బేఖాతరు చేస్తూ ప్రమాదాలకు కారణమౌతున్నారు. ఇప్పటికైనా రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చెయ్యకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

షబ్బీర్‌కు ఎమ్మెల్యే పుట్టా నివాళి

విశాలాంధ్ర - మైదుకూరు : వనిపెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఫరీద్ భాయ్ గారి షబ్బీర్ నిన్న రాత్రి మరణించిన వార్త విని నిర్ఘాంత పోయినట్లు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. వార్త విని హుటాహుటిన ఆదివారం ఉదయం ఒనిపెంట లోని షబ్బీర్ గృహమునకు వచ్చి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధత కలిగిన, పార్టీ కోసం ఎల్లవేళలా పనిచేసే షబ్బీర్ మరణ వార్త తనను కలచివేసింది అని అన్నారు. షబ్బీర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత సమయంలో మనో ధైర్యముగా ముందుకు సాగాలని, కుటుంబ సభ్యులకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మైదుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఖాజీపేట తెదేపా నాయకులు కమలాపురం గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు.

నగరంలో జోరు వాన

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలో సాయంత్రం జోరు వాన కురిసింది ముహుర్తాలు ఇతర కార్యక్రమాలకు సమయం కావడంతో ప్రైవేట్ సంస్థల పని చేస్తున్న కార్మికులు సామాన్య ప్రజలు వర్షం దెబ్బకు ఎక్కడికక్కడే నిలిచిపోయారు. జోరు వర్షం కారణంగా రోడ్లపైకి నీరు నిలిచాయి. డ్రైనేజ్ కాలువలు పొంగిపొర్లాయి. దీంతో ద్విచక్ర వాహనాలు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వర్షపు నీరు డ్రైనేజీ నీళ్లు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. దీంతో అక్కంఎట కుప్పురువారిపల్లి వాహనాలు రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఉద్యమ త్యాగధనుల నుండి నేటి తరం స్ఫూర్తి పొందాలి.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయ ఉద్యమ పోరాటంలో ఆనాటి త్యాగధనుల నుండి నేటి తరం స్ఫూర్తి పొందాలని రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు సురేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం నాడు ఎస్టీయు భవన్ కడప నందు 78 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలలో ఎస్టీయు జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, వీణా విజయరామరాజు మరియు ముఖ్బు మొహిద్దిన్ గారు లకు నివాళులు అర్పించి ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న జిల్లా నాయకులను ఉద్దేశించి కే.సురేష్ బాబు, సీనియర్ నాయకులు యు.జయ రామయ్య మాట్లాడుతూ ఏడు దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమ కాలంలో స్వర్గీయ వీణా విజయరామ రాజు, వి.పి రాఘవాచారి, పెర్నా శ్రీరామ మూర్తి లాంటి నాయకులు ఉద్యమాల ద్వారా ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణను, ట్రిపుల్ బెనిఫిట్ స్కీ మ్ ద్వారా పెన్షన్, గ్రాట్యుటీ,కమ్యుటేషన్ ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ పొందే సౌకర్యాన్ని, అప్రెంటిస్ రద్దును, 010 హెడ్ కింద జీతాలను కౌన్సిలింగ్ విధానంలో ఉపాధ్యాయ బదిలీలను ఇలాంటి అనేక సౌకర్యాలు సౌలభ్యాలు ప్రాతినిధ్యాలు ఉద్యమాల ద్వారానే ఆనాటి నాయకులు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి నవతరం నాయకులు విద్యారంగం మరియు ఉపాధ్యాయ క్షేత్రంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ ఆవిర్భావ వేడుకలలో సీనియర్ నాయకులు హైదర్ ఆలీ,శంకరయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.బాలగంగాౕండి, పి.రషీద్ ఖాన్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, జిల్లా నాయకులు విశ్వనాథ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి,రవి శంకర్ రెడ్డి, రెడ్డెన్న, సాదిక్, సునీల్, వెంకటసుబ్బ య్య, వీరేంద్ర, రాజేంద్ర, గాలి సుబ్బరాయుడు, నంద గోపాల్ రెడ్డి ,ప్రదీప్, బి.ఫక్రుద్దిన్, శ్రీనువాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యర్రగుంట్లలో స్కేటింగ్ పోటీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కింగ్స్ స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఎర్రగుంట్లలో ఆదివారం అండర్-4-6-8-10-12-14 విభాగాలలో స్కేటింగ్ పోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్.సూర్యనారాయణరెడ్డి హాజరవగా పోటీలలో ప్రొద్దుటూ రు, కడప, ఎర్రగుంట్ల, జువారీ నుండి సుమారు వంద మంది బాలబాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో చంద్ర, తిరుమలయ్య, నాగేశ్వరరావు, నాగేంద్ర, దినేష్, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలు ఈ నెల 16న కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.

నూతన మంత్రులకు శుభాకాంక్షలు

కేంద్ర మంత్రులకు ఆది, భూపేష్ అభినందనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఢిల్లీలో టీడీపీకి చెందిన నూతన కేంద్ర మంత్రుల రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లను జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. వారు కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ఆది, భూపేష్‌లు శుభాకాం క్షలు, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు సమీకరించాలని వారు నూతన మంత్రులను కోరినట్లు సమా చారం. ఈ కార్యక్రమంలో జి.పురుషోత్తమ్‌రెడ్డి, ఎస్.నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్డీఏ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-అట్లూరు : రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయ దంకా మోగించడంతో బద్వేలులో జిల్లా తెలుగు యువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిద్దవటం రోడ్ లోని మసీదు రూములలో కేకును కోసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా దాదన భూపాల్ రెడ్డి హుస్సేన్ పీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహంగీర్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రజలు వైసిపి అరాచక పాలనకు అంతం పలికారన్నారు విడిపోయిన నవ్యాంధ్రప్రదేశ్ తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని 175 సీట్లకు గాను కూటమికి 164 సీట్లు సాధించి పెట్టారన్నారు. ప్రజల నమ్మకం మరో ఐదేళ్ళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాటూరు నరసింహారెడ్డి, బి కోడూరు టిడిపి నాయకులు షేక్ ముస్తఫా ముని రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, వడ్లపూడి నాగభూష ణం, రమణయ్య, జేటీ చారి. పుష్ప రాజు. రాజ్ కుమార్. మహబూబ్‌బాష పాల్గొన్నారు.